

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 181 జీలు : 4 వెల: రూ : 2 శనివారం, 7 సెప్టెంబర్ 2024

## తెలంగాణలో మరో రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు.



హైదరాబాద్, అగ్రనేత న్యూస్ : గత వారం రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. మరో రెండు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 7, 8వ తేదీల్లో యతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

## రైతులకు శుభవార్త..



ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 18వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న రైతులకు శుభవార్త. నివేదికల ప్రకారం, ఈ విడతను అక్టోబర్ 2024లో విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని సమాచారం. అంతకుముందు 17వ విడతను జూన్ 2024లో ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. వారణాసిలోని 9.26 కోట్ల మందికి పైగా రైతులకు 17వ విడతగా రూ.21,000 కోట్లకు పైగా ప్రధాని మోదీ విడుదల చేశారు. ఈ విడతను ఉత్తరప్రదేశ్‌లో జూన్ 18, 2024న విడుదల చేయగా, 16వ విడత ఈ సంవత్సరం ఫిబ్రవరిలో విడుదలైంది.

## తెలంగాణ డీఎస్సీ ఫైనల్ 'కీ' వచ్చేసింది.




హైదరాబాద్, సెప్టెంబర్ 6: తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ తుది ఆన్సర్ కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్. డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షల ఫైనల్ కీ శుక్రవారం (సెప్టెంబర్ 6) విడుదలైంది. పరీక్షకు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో సబ్జెక్ట్ వైజ్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. స్కూల్ అసిస్టెంట్, ల్యాంగ్వేజ్ పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్, ఫిజికల్ ఎడ్యుకేషన్.. పోస్టులకు సంబంధించి వేర్వేరుగా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఇందులో సెషన్ల వారీగా, సబ్జెక్టుల వారీగా ఆన్సర్ కీలను అందుబాటులో ఉంచారు.

## వరద పరిస్థితిపై అధికారులతో వరుసగా సమీక్షలు




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైరల్ జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ ఆయన గురువారం (సెప్టెంబర్ 05) ఉదయం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ వైద్యుల సూచనలు తీసుకొంటున్నారు. పవన్ కల్యాణ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు సైతం వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంతకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం భారీగా విరాళం ప్రకటించారు పవన్ కల్యాణ్. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు రూ. కోటి చొప్పున సీఎం వరద సహాయనిధికి విరాళం అందజేసిన పవన్ కల్యాణ్.. ఏపీలో వరద ప్రభావిత పంచాయతీలకు రూ. లక్ష చొప్పున ఇస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 400 పంచాయతీలకు లక్ష చొప్పున (మొత్తం రూ. 4 కోట్లు) తానే స్వయంగా విరాళం పంపిస్తానని మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. మొత్తమ్మీద రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం వ్యక్తిగతంగా 6 కోట్ల విరాళం అందజేశారు పవన్ కల్యాణ్.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



హైదరాబాద్ : వినాయక చవితి పర్వదినాన్ని పు-రస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని గణనాథున్ని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని కేసీఆర్ తెలిపారు.

## ఏపీని ముంచెత్తిన వరదలు.



అమరావతి, సెప్టెంబర్ 5: తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో హృదయవిదరక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా భారీ వర్షాలు వరదల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 33 మంది మృతి చెందారు. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 25 మంది మృతి చెందగా.. ఇద్దరు వరద నీటిలో గల్లంతయ్యారు. ఇక గుంటూరు జిల్లాలో 7 మంది మృతి చెందగా.. పల్నాడు జిల్లాలో ఒకరు మృత్యువాత పడ్డారు. లక్షల ఎకరాల్లో పంటలు వరద నీళ్లపాలైంది. రాష్ట్రంలో దాదాపు 1,69,370 ఎకరాల్లో పంట, 18,424 ఎకరాల్లో ఉద్యాన వన పంటలకు నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో 2లక్షల34 వేల మంది రైతులు నష్టపోయారు. మరోవైపు పౌల్ట్రీ పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. రాష్ట్రంలో పలు చోట్లు దాదాపు 60 వేల కోళ్లు మృతి చెందాయి. 275 పశువులు వరద నీళ్ల ధాటికి మరణించాయి. వరదల వలన 22 సబ్ రైల్వే స్టేషన్‌ల దెబ్బతిన్నాయి. 3,973 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయి. పలు జిల్లాల్లోని 78 చెరువులకు, కాలువలకు గండ్లు పడ్డాయి. వర్షం వరదల వలన 6,44,536 మంది నష్టపోయారు. 214 రిలీఫ్ క్యాంపుల్లో ప్రస్తుతం 45,369 మంది ఆశ్రయం పొందుతున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు 50 ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ టీంలు రంగంలోకి దిగాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం అందించేందుకు 6 హెలికాప్టర్లు పని చేస్తున్నాయి. 228 బోట్లను సిద్ధం చేశారు. 317 గజ ఈతగాళ్లను రంగంలో దింపారు. కృష్ణా నదికి లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినట్లు.. తాజా అప్‌డేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

# మట్టి వినాయకులని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం: రాజితపరమేశ్వర్ రెడ్డి





**-మట్టి వినాయకులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, సెప్టెంబర్ 6( అగ్రనేత ):** జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉప్పల్ లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఉప్పల్ లోని వీటీ కమాన్ వద్ద శుక్రవారం గణపతులను రజితపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,తుమల్ల దేవి రెడ్డి ,తోకట రాజు ,బాకారం అరుణ్ , పాలడుగు లక్ష్మణ్, గౌరిగ మహేష్ ,బజార్ నవీన్ గౌడ్ ,సి డి వెంకట్ ,అన్వర్ ,తుమ్మల రాజేందర్ రెడ్డి ,గజల్లా వెంకట్ రెడ్డి ,హరి బాబు ,నాగూర్ బాషా ,రంగుల శేఖర్ ముదిరాజ్ ,వంశీ జీతూ ,నరేష్ ,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకులను పూజించాలి పర్యావరణాన్ని రక్షించాలి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్, సెప్టెంబర్ 6 (అగ్రనేత ):** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం లో వివిధ కాలనీ ప్రతినిధులకు ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించడమే శ్రేయస్కరం అని ప్రకృతి వరప్రసాదమైన మట్టితో చేసిన విగ్రహాలనే ఉపయోగించాలి, మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణ సమతుల్యతను కాపాడుదాం అని ఎవరికైనా వినాయకులు కావాలంటే వార్డ్ కార్యాలయం వద్ద కి రావాల్సిందిగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్ ,బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు, రవీందర్ గౌడ్, ఎండి హనీఫ్ , బాలకృష్ణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ బి కాలనీ వార్డు కార్యాలయంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా, సెప్టెంబర్ 6( అగ్రనేత ):** వినాయక చవితి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి డివిజన్ ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కలుషిత మవుతుందని, దీని నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా ఈ యొక్క బంక మట్టితో తయారు చేసిన గణనాధులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు సంక్షేమ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ





**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( అగ్రనేత ):** ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీమాధవి, ఉప్పల్ సెక్టార్ ఎస్సై చిరంజీవి, ట్రాఫిక్ ఎస్ఐ బాల నరేష్, స్థానిక ప్రముఖులు మహంకాళి నరసింహ, యూ.బీ. చారి, కంచర్ల భరత్ రెడ్డి, తీగ విఠల్రావు, కృష్ణమాచారి , రఘు రాములు, సుబ్బారెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు దొంతుల వెంకట్రాంరెడ్డి, నరోత్తం రెడ్డి తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి కిషోర్, సురేష్, శ్రీధర్ రావు, దాశరాజు శివాజీ, జర్నలిస్టులు నరసింహారెడ్డి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఏఎస్ రావు నగర్, సెప్టెంబర్ 6 ( అగ్రనేత ):** డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జి ఆర్ రెడ్డి నగర్ లో నూతనంగా 30 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏఈ కీర్తి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి లను పంపిణీ చేసిన కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్





**హబ్సిగూడ, సెప్టెంబర్ 6( అగ్రనేత ):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వార్డు కార్యాలయంలో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ చేశారు. ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి భక్తి శ్రద్ధలతో గణపతి ప్రతిమలను కార్పొరేటర్ చేతులమీదుగా తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మట్టి గణపతి- మహాగణపతి అని మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్,రంగరవి, భరత్ జీ,బానోత్ రమేష్ నాయక్,అల్కాపురి సురేష్,కట్ట భాస్కర్ ,సాదినేని గీత,కోండేరు స్రవంతి,లక్ష్మి,మరియు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు మృతి :

## తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సంతాపం



**హైదరాబాద్, సెప్టెంబర్ 6( అగ్రనేత ):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పాల్గొని ధూమ్ ధాం వేదికలకు అండగా నిలబడ్డ తెలంగాణ ఉద్యమకారుడు భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మృతికి తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సంతాపాన్ని తెలియజేస్తుంది. జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య ఉపాధ్యక్షుడు పున్ రెడ్డి జైపాల్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ఉద్యమకారుడిగా బాలకృష్ణారెడ్డి సేవలు చిరస్మనీయమైనవని అన్నారు. మలిదశలో సాగిన ఉద్యమంలో ధూమ్ ధాం ఆటపాట పాటలకు కళాకారులను ప్రోత్సహించి వేదికలను ఏర్పాటు చేయడం ద్వారా జిట్టా అగ్రభాగాన నిలబడ్డారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారులు అందరికీ గుర్తుండేలా చిట్టా బాలకృష్ణారెడ్డి సేవలను ప్రపంచానికి చాటాలిసిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు . జిట్టా మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు

# శ్రీ చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయ పునర్ నిర్మాణంలో భాగంగా ప్రత్యేక పూజలు





**- ప్రత్యేక పూజలు పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, దాతలు**

**చిలుకా నగర్, సెప్టెంబర్ 6 ( అగ్రనేత ):** చిల్కానగర్ శివాలయం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయంలో ఆలయ పునర్ నిర్మాణం లో భాగంగా మొదటి రోజు పూజా కార్యక్రమానికి కొనసాగింపుగా శుక్రవారం మరికొన్ని పిల్లర్ లకు భూమిపూజ, యంత్రపూజ పంచలోహ నవరత్న పూజ నిర్వహించడం జరిగింది పూజలో దాతలతో ఆలయ కమిటీ సభ్యులు పూజ చేయించడం జరిగింది. పూజలో దాతలు, ఆలయకమిటీ సభ్యులు గోనె అంజయ్య ముదిరాజ్ ఆండాలు దంపతులు, కొనాని రాంరెడ్డి పుష్ప దంపతులు, పాల్వంచ విట్టల్ పద్మ దంపతులు, కదాండి శ్రీనివాస్ రెడ్డి దంపతులు పూజలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పూజరి ఉదయ్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్ కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, అడెపు అంజయ్య, సంఘీ స్వామి యాదవ్, షామీర్పేట చంద్రయ్య, కొనాని మహేందర్, కావలి నర్సింహ్మ , గుర్రాల మల్లేష్ , కృష్ణ ముదిరాజ్, మడిపడిగే శ్రీనివాస్, దత్త సాయి, పెరుమాళ్ శివ కుమార్, తమ్మల పరమేష్, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ కార్యాలయం ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా, సెప్టెంబర్ 6( అగ్రనేత ):** డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని లక్ష్మి పురం కాలనీ లో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కి ఈ కార్యాలయం ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట పూరపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



సదాశివపేట అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పూరపాలక సంఘం ఆధ్వర్యంలోని వినాయక చవితి సందర్భంగా గాంధీ చౌక్ వద్ద మట్టి వినాయకులను భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ కౌన్సిలర్ విశ్వనాథం ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ కుమారస్వామి మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నడం జరిగింది.

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలివ్వాలి: ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి








హైదరాబాద్, సెప్టెంబర్ 6 (అగ్రనేత ): జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (జీజేహెచ్ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి కూడా ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో ఉన్న దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీకి కూడా రేవంత్‌రెడ్డి ఇంటి స్థలం ఇస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉందని మామిడి సోమయ్య ధీమా వ్యక్తంచేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకూ ఇచ్చేలా ప్రకటన చేయాలని ఆయన సీఎంను కోరారు. అలాగే ప్రకటనతోపాటు నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యతో పాటు అన్ని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం చేసి చూపించాలని, లేదంటే గత ప్రభుత్వంలో మాదిరిగా జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ చేస్తున్న పోరాటానికి తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తాయని అన్నారు.

# శ్రీ భాషిత పాఠశాలలో స్వయం పాలక దినోత్సవం (సెల్ఫ్ గవర్నింగ్ డే)

ఆర్మూర్ సెప్టెంబర్ 06, అగ్రనేత ప్రతినిధి లిక్కి సావన్ కుమార్ : ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా స్వయంపాలక దినోత్సవం (సెల్ఫ్ గవర్నింగ్ డే) గురువారం రోజు నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా 10వ తరగతికి చెందిన విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి వారు తరగతులు నిర్వహించారు.అంతేకాకుండా ఉపాధ్యాయులు రోజు విద్యార్థులు కోసం ఎంత తపన పడుతుందో మాకు అర్థమైందని విద్యార్థులు వివరించారు. మధ్యాహ్నం సమయంలో అలీ టవర్స్ పెర్కిట్ లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాషిత పాఠశాల డైరెక్టర్ పోలపల్లి సుమాలిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు వారి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని వారిలో జరిగిన అభివృద్ధి గురించి ఒక్కొక్కరుగా మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు అంతేకాకుండా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది అవకాశం లాగా వచ్చిన కాని దాన్ని సద్వినియోగపరచుకోవాలి అని చెప్పారు.శ్రీ భాషిత పాఠశాల లో పనిచేసే ఉపాధ్యాయులందరూ కూడా నా కుటుంబ సభ్యులతో సమానంగా స్వీకరిస్తాను. నా పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అందరికీ నా వంతు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని కొనియాడారు. అనంతరం ప్రతి ఒక్క ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులందరూ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో




పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రిన్సిపల్, కోర్ కమిటీ మెంబర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

ఆర్మూర్ సెప్టెంబర్ 6 అగ్రనేత ప్రతినిధి లిక్కీ సావన్ కుమార్ :క్షత్రియ




ఇంజనీరింగ్ కళాశాల యందు బీటెక్ ఫస్ట్ ఇయర్%దీ%.మరియు డిప్లమా ఫస్ట్ ఇయర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. సురేష్ అల్లాడి పాల్గొన్నారు. ఇందులో భాగంగ మొదటగా శాస్త్రీయ నృత్యాలు చేసి నూతనంగా ప్రవేశం తీసుకున్న డిప్లమా మరియు బీటెక్ విద్యార్థులకు స్వాగతం పలికారు.తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా క్షత్రియ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస ,వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ ,సెక్రటరీ అల్జాపూర్ దేవందర్, డా: ఆర్.కె. పాండే మరియు ముఖ్య అతిథి డా: సురేష్ అల్లాడి వేదికను అలంకరించారు . మొదటగా డా: ఆర్ కె పాండే మాట్లాడుతూ బీటెక్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ ని పరిచయం చేశారు .అంతేకాకుండా కళాశాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం చెబుతూ విద్యార్థులకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయో మాట్లాడారు ప్రతి ఒక డిపార్ట్మెంట్ గురుంచి మాట్లాడుతూ వాటి యొక్క ఫెసిలిటీ , రీసెర్చ్ అవకాశాలు,లేబరోటరీస్,మరియు ఉపోధ్యాయులు గురించి చెప్పారు.విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు కళాశాలలో ఎలా ఉండాలో ,డ్రెస్ కోడ్ మరియు తరగతి సమయాలు గురించి చెపారు. చివరిగా తల్లిద్రందులకు ధన్యవాదాలు తెలుపుతూ వారిని మా పిల్లలగా మంచి విద్యార్థులాగా తీర్చి దిద్దుతామని చెప్పి ముగించారు.తర్వాత బి ఎస్ హెచ్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మాట్లాడుతూ మొదటి సంవత్సరం గురుంచి చెబుతూ సబ్జెక్టులు ,క్లాసులు, మరియు హాజరు శాతం ఎంతో ఉండాలో చెప్పి,నూతన విద్యార్థులు మంచి సూచనలు చేశారు. అంతే కాకుండా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుకై తల్లిదండ్రులు కృషి కూడా అవసరమని గుర్తు చేశారు.తర్వాత ఎంబీఏ హెచ్ ఓ డి డా. సుధాకర్ మాట్లాడుతూ కళాశాల ఫెసిలిటీస్ గురించి మరియు విద్యార్థులు ఏదైనా సాధించాలంటే వాళ్లకు పట్టుదల, కృషి ఉండాలని అది ఎలా అలవరచుకోవాలో చెప్పారు.తర్వాత డిప్లమా కోఆర్డినేటర్ సుజీత్ మాట్లాడుతూ డిప్లొమా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ని విభాగాలు ఉన్నాయి,వల్లకు ఇచ్చే ఫెసిలిటీస్ ,మరియు సిలబస్ గురించి చాలా చక్కగా పిల్లలకు అర్థమయ్యేలా చెప్పారు. తర్వాత కొందరు తల్లిదండ్రులు మాట్లాడారు వారు కళాశాల గురించి ,ఎందుకు ఇక్కడ పిల్లలను జాయిన్ చేసారో వాళ్ల భావాలను ఆలోచనలను పంచుకున్నారు. తర్వాత క్షత్రియ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటగా కళాశాల ముఖ్య ఉద్దేశం,ఉన్నత విద్య పరిపూర్ణ వక్తితం గురుంచి చెబుతూ దాని వెనుకాల ఉద్దేశం మరియు నూతన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు సూచనలు చేశారు.చివరిగా డా : సురేష్ అల్లాడి, మోటివేషనల్ స్పీకర్ , విద్యార్థులకు స్ట్రెస్ మానేజ్మెంట్ గురించి, వాటిలో వివిధ రకాల స్ట్రెస్సెస్ గురించి, ఎలా ఆదిగమించాలో చాలా క్లుప్తంగా వివరంచారు. అలాగే ఈ అవకాశాన్ని ఇచ్చిన క్షత్రియ కళాశాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో, విద్యార్థులు , తల్లి దండ్రులు, మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు..

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణ పరిరక్షణ కాపాడుదాం- ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి

అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజిద్దామని మల్కాజిగిరి శాసనసభ్యులు మరియు రాజశేఖర్ రెడ్డి అన్నారు వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిహెచ్ఎంసి సహకారంతో డివిజన్ ప్రజలకు ఆయన స్థానిక కార్పొరేటర్ మిత్రుల సునీత రాము యాదవ్ తో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మీకలా సునీత రాము యాదవ్ నాయకులు మేకల రాము యాదవ్ వెంకన్న జిహెచ్ఎంసి అధికారులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు




# అంక్సాపూర్ పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాల వితరణ




**-విద్యార్థుల సహాయంతో బంక మట్టితో 105గణపతి విగ్రహాల తయారీ**

ఆర్మూర్ సెప్టెంబర్ 06, అగ్రనేత ప్రతినిధి లిక్కి సావన్ కుమార్ :జడ్పిహెచ్ఎస్ అంక్సాపూర్ పాఠశాల యందు మట్టితో తయారుచేసిన 105 గణపతి విగ్రహాలను వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ మల్లీశ్వరి అధ్యక్షత వహిస్తూ ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పసుపుల రఘునాథ్ విద్యార్థుల సహాయంతో బంక మట్టి గణపతి 105 తయారు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు ఈ సందర్భంగా మట్టి వినాయకులను తయారుచేసిన ఉపాధ్యాయుడు రఘునాథను అభినందించడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పిఓపితో తయారు చేయబడిన విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయడం వల్ల కలుషితమే కాకుండా అది కరగడానికి ఎక్కువ సమయం పడుతుందని అంతేకాకుండా ఆ విగ్రహాలకు పూసిన అతి సాంద్రత ఘన రంగులు నీటిలో గల జీవులకు సంకటంగా మారుతుందని అంతేకాకుండా మీరు కలిసి దాని ద్వారా పశువులకు అంతేకాకుండా భూగర్భ జలాలు కలుషితం అవుతాయని తెలిపారు కాబట్టి అందరూ తప్పనిసరిగా మట్టి గణపతులను పూజించి తొమ్మిది రోజుల తర్వాత వాటిని నదులలో అందుబాటులో గల చెరువులలో నిమజ్జనం చేయాలని కోరారు అంతేకాకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించి విద్యార్థులందరికీ కూడా మట్టి గణపతులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం రవిచంద్ర సునీత శ్రీదేవి మేడం రాజేంద్ర దామోదర్ గౌడ్ కాంతయ్య సదాశి వ్ దేవరాజ్ వినోద్ శ్రీలక్ష్మి దేవ సుకన్య యమున జాన్సన్ వేణుగోపాల్ రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ.




సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లాలో వినాయక నవరాత్రి వేడుకలు సందర్భంగా జిల్లాలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎస్పి రూపేష్ సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఎస్సైలు ప్రతి మంటపాన్ని స్వయంగా పరిశీలించాలని తెలిపారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయకుండా చూడాలని పేర్కొన్నారు. వినాయక మంటప నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలని తెలిపారు. రెండు పండుగలు ఒకేసారి రావడం మూలంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన తెలిపారు. మిలాద్ ఉన్ నబి, మరియు వినాయక నిమజ్జనం ఒకేసారి రావడంతో ఇరు వర్గాలు వారు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఎక్కడ కూడా జిల్లాలు నిమజ్జనం కానీ పండగలు జరిగే రోజు కానీ అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఎవరు కూడా ఊరుకునేది లేదని ఆయన సూచించారు. పండగలు రెండు ఒకేసారి రావడంతో శాంతి సామరస్యంతో జరుపుకోవాలని ప్రశాంత వాతావరణంలో పండగలు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఉత్సాలో ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు ప్రతి ఒక్కరూ ఒక పోలీసులాగా పని చేయాలని కోరారు నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాలను ఆహ్లదకరంగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

# సఫిల్గుడా చెరువును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి :సఫిల్గుడా నిమజ్జన ఘాట్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్,బీ కే శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్,సయ్యద్ మబ్బు,ఫరీద్, మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ , భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా, ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మట్టి వినాయకుడిని పంపించేసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి : మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ పర్యావరణ మట్టి వినాయకుని పూజిద్దాం అన్నారు మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్,సయ్యద్ మబ్బు,ఫరీద్, మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం - జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి సెప్టెంబర్ 06 (అగ్రనేత ) కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని మట్టి వినాయకుని పూజితం పర్యావరణాన్ని కాపాడుదాం జిల్లా గణేష్ నేత అని అన్నారు. నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినీ పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకులను నీటిలో కలపడం వల్ల నీరు కలుషితం అవుతుందని దానివల్ల జలచారాలకే కాకుండా భవిష్యత్ తరాల మన పిల్లలకు ఎంతో చెడు చేసిన వాళ్ళమవుతామని.. అందువల్లనే మట్టి గణపతిని పూజించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.



# పవర్ బోర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పవర్ బోర్ ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్ మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన: సీఐ సందీప్ కుమార్

అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి : నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ నందు మహిళా ఆఫీసర్లకు మట్టి వినాయకుని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అందరూ కూడా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుచున్నాము . నేరేడ్మెట్ ప్రజలందరికీ కూడా వినాయక చవితి శుభాకాంక్షలు



# ఎం.ఈ.ఓ ను కలిసిన ఎస్.జి.టి నాయకులు

ఆర్మూర్ సెప్టెంబర్ 06 అగ్రనేత ప్రతినిధి లిక్కి సావన్ కుమార్:



ఆర్మూర్ మండల విద్యాధికారి రాజా గంగారాం నూతనంగా ఏర్పడిన ఆర్మూర్ మండల ఎస్.జి.టి అధ్యక్షులు పొన్న ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ ఇతర కార్యవర్గ సభ్యులు అరవింద్, బసంత్,బాలనంద్, చంద్రశేఖర్,మెట్టు గంగారాం,ప్రవీణ్ గౌడ్,శ్రావణి, రోజా మర్యాద పూర్వకంగా కలిసి ప్రాథమిక పాఠశాల పరిస్థితుల గురించి, ఎస్.జి.టి లు ఎదుర్కొంటున్నా సమస్యల గురించి చర్చించడం జరిగింది. ప్రాథమిక పాఠశాలల మరియు ఎస్.జి.టి ల విషయంలో కూడా ఏ సమస్యలు ఉన్న తన పరిధిలో ఖచ్చితంగా వాటి పరిష్కారం చేస్తానని ఎం.ఈ.ఓ తెలపడం జరిగింది. అలాగె ఎస్.జి.టి లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి విషయంలో ఎస్.జి.టి లు ఐక్యంగా పోరాడాలని సూచించారు. మీ పోరాటంలో తన వల్ల ఏ అవసరం ఉన్న ముందుంటానని తెలిపి ఎస్.జి.టి లలో మనోబలాన్ని నింపారు. ఇట్టి కార్యక్రమంలో శిరీష, రంజిత, నాగరాజు,మహేందర్, రాజారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి



**వినాయక చవితి శుభాకాంక్షలు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

అగ్రనేత జిల్లా బ్యూరో : సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ొ% ఈ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విగ్నేశ్వరున్నే అని చెప్పారు. విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు. విగ్నేశ్వరుని దయతో ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆ విగ్నేశ్వరుణ్ణి ప్రార్థించారు. ప్రతి ఒక్క ఇంటిలో మట్టి గణపతి ప్రతిమ ను పూజించాలన్నారు. మట్టి గణపతి పూజించడం ఎంతో శ్రేష్ఠమని " మట్టి గణపతే మహా గణపతి " అని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షణ తో దేవుణ్ణి పూజించాలని పిలుపునిచ్చారు.

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలివ్వాలి




-ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి

హైదరాబాద్, అగ్రనేత న్యూస్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ (జీజేహెచ్ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి కూడా ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో ఉన్న దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీకి కూడా రేవంత్‌రెడ్డి ఇంటి స్థలం ఇస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉందని మామిడి సోమయ్య ధీమా వ్యక్తంచేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకూ ఇచ్చేలా ప్రకటన చేయాలని ఆయన సీఎంను కోరారు. అలాగే ప్రకటనతోపాటు నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యతో పాటు అన్ని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం చేసి చూపించాలని, లేదంటే గత ప్రభుత్వంలో మాదిరిగా జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ చేస్తున్న పోరాటానికి తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తాయని అన్నారు.

# ఆధ్యాత్మికత తో పాటు పర్యావరణం కాపాడుకోవాలి

**మట్టి వినాయకులు పంపిణి చేసినా నాగారం చైర్మన్ చంద్రారెడ్డి. కౌన్సిలర్ అనంత్ రెడ్డీ, నాయకులు ప్రభాకర్ రెడ్డి**

కీసర మండల అగ్రనేత న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి వినాయక చవితి సందర్భంగా మట్టివినాయకులునూ నాగారం మున్సిపాలిటీ లో ఉచితంగ పంపిణి చేశారు.చేంద్ర రెడ్డీ మాట్లాడుతూ ఆధ్యాత్మికత తో పాటు పర్యావరణం కూడా కాపాడుకోవలసిన బాధ్యత అందరి పై ఉందనీ, ప్రజలలో భక్తీ భవాలు పెంపొందించుకోవాలి అనీ చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు.రాబోవు తరానికి మన సంస్కృతి,సంప్రదాయాలు అందించాలని కౌన్సిలర్ కౌన్సిలర్ అనంత్ రెడ్డి అన్నారు. ప్రజల భక్తీ భావాన్ని దృష్టిలో ఉంచుకొని, సేవదృక్పతం తో కౌకుట్ల ప్రభాకర్ రెడ్డి ఉచితంగా మట్టి వినాయకులు పంపిణి చేశారు.చైర్మన్ చెంద్రా రెడ్డీ మాట్లాడుతూ ఈ విధంగా సమాజ సేవా లో పాల్పంచుకొన్నందుకు ప్రభాకర్ రెడ్డి నీ అభినందించారు.



# మట్టి గణపతి ప్రతిమలు వాడుదం - పర్యావరణాన్ని కాపాడుదం కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి : మల్కాజిగిరి నియోజకవర్గం లోని వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఆనంద్ భాగ్ కమ్యూనిటీ హాల్ లో దీన్ దయాళ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఉచిత మట్టి గణపతి ప్రతిమలు (విగ్రహాలు) పంపిణీ కార్యక్రమం లో కార్పొరేటర్ శ్రీమతి క్యానం రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ సుబ్రమణ్యం,రవి కుమార్,రాజేందర్, దీన్ దయాళ్ నగర్ ఉపేందర్,గోపీనాథ్, మహిళలు సంగీత,మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి :గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్లో 48 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను స్థానిక కార్పొరేటర్ మరియు బల్దియా అధికారులతో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదివరకు చిన్న చినం వర్షాలకు వాణి నగర్ ప్రాంతంలో వర్షపు నీరు రోడ్ల పై నిలిచి ప్రజలకు ఇబ్బందిగా ఉండేదన, ఈ బాక్స్ డ్రైన్ నిర్మాణంతో సమస్య పరిష్కారం అవుతుందని, అధికారులు నాణ్యత పరమైన విషయాల్లో ఖచ్చితంగా వ్యవహరించాలని, త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జి.హెచ్.యం.సి ఎ.ఈ. దివ్య జ్యోతి, సీనియర్ నాయకులు వెంకన్న, రాము యాదవ్, కిట్టు తదితరులున్నారు.

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలివ్వాలి




## -ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి

అగ్రనేత న్యూస్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ (జీజేహెచ్ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి కూడా ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారలోకి వచ్చిన తర్వాత తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో ఉన్న దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీకి కూడా రేవంత్‌రెడ్డి ఇంటి స్థలం ఇస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉందని మామిడి సోమయ్య ధీమా వ్యక్తంచేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకూ ఇచ్చేలా ప్రకటన చేయాలని ఆయన సీఎంను కోరారు. అలాగే ప్రకటనతోపాటు నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు పులిపలుపుల ఆనందం, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యతో పాటు అన్ని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం చేసి చూపించాలని, లేదంటే గత ప్రభుత్వంలో మాదిరిగా జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ చేస్తున్న పోరాటానికి తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తా-యని అన్నారు.

# తారా కళాశాలలో చివరి దశ అడ్మిషన్లు

సదాశివపేట అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లా .సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో దోస్త్ ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందుటకు చివరి దశ అడ్మిషన్లు ప్రారంభమైనాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. తెలంగాణ ప్రభుత్వము ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకై నిర్వహించే దోస్త్ చివరి దశ అడ్మిషన్లు తారా కళాశాలలో జరుగుతున్నాయని, ఇప్పటివరకు అడ్మిషన్లు పొందని వారు, దూర ప్రాంతాలలో అడ్మిషన్ వచ్చిన వారు ఆన్లైన్లో 400 రూపాయలు చెల్లించి ఈనెల తొమ్మిదవ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు. అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసినటువంటి వారు తారా ప్రభుత్వ కళాశాలకు మొదటి ప్రాధాన్యత గా ఆప్షన్స్ ఇచ్చుకోవాలని, ఆ తర్వాత సీట్ వచ్చినటువంటి వారు ఈనెల 12, 13 వ తేదీల మధ్య కళాశాలలో అడ్మిషన్ పొందాలని తెలిపినారు. దోస్తుకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా 9441 0690 20 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపినారు.

# వినాయకుడి చిత్రాలను గీసిన చిన్నారి కి అభినందనలు వెలువ

కూకట్ పల్లి సెప్టెంబర్ 06 (అగ్రనేత ) కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డిఏవి పాఠశాలలో చదువుతున్న ఐదవ తరగతి ఓ చిన్నారి తనలో దాగి ఉన్న సృజనాత్మకతకు పదును పెట్టి గీసిన వినాయకుడి చిత్రాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. గోవింద్ ఆధ్యా గీసిన చిత్రాలు పాఠశాల ఉపాధ్యాయులతోపాటు పలువురుని ఆకట్టుకుంటున్నాయి. అతి చిన్న వయసులోనే పూర్తిస్థాయి చిత్రాలు గీయడం పట్ల పలువురు గోవింద్ ఆధ్యాను అభినందిస్తున్నారు. భవిష్యత్తులో వయసుతోపాటు తన చిత్రలేఖరానికి పూర్తిస్థాయిలో సృజనాత్మకతకు మరింత పదును పెడితే గోవింద ఆద్య ప్రొఫెషనల్ చిత్రకారుని కావడంలో సందేహం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co